క్లుప్తంగా

నాటుకోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



పౌల్ట్రీ యూనిట్‌ను పరిశీలిస్తున్న పీడీ విద్యాసాగర్

రణస్థలం: స్వయం శక్తి సంఘాల్లో ఉన్న మహిళలు నాటుకోళ్ల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డి.వి.విద్యాసాగర్ అన్నారు. రణస్థలం మండలం కమ్మసిగడాంలో మదర్ పౌల్ట్రీ యూనిట్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు మహిళల ద్వారా పౌల్ట్రీ యూనిట్‌ను నడిపించవచ్చన్నారు. కోడిగుడ్లను గర్భిణులకు, బాలింతలు పౌష్టికాహారంగా ఉపయోగించవచ్చన్నారు. కార్యక్రమంలో డీపీఎం సన్యాసిరావు, ఏరియా కో ఆర్డినేటర్ పి.రవికుమార్, ఏపీఎం రత్నం, సీసీలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మహిళలు పెరటి కోళ్ల పెంపకం చేపట్టాలని డీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్ డి.వి.విద్యాసాగర్ అన్నారు. కనుగులవానిపేటలో నిర్వహిస్తున్న మదర్ పౌల్ట్రీ యూనిట్‌ను ఆయన పరిశీలించారు. ఏడీ సన్యాసిరావు, ఏసీ కొండలరావు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ రామారావు

శ్రీకాకుళం క్రైమ్ : ఆటోలు నడిపేవారు జాగ్రత్త వహించాలని.. ముఖ్యంగా స్కూల్ పిల్లలను తీసుకువెళ్లేవారు మరింత భద్రంగా నడిపి ప్రమాదాల బారినపడకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. ఈ మేరకు బుధవారం డేఅండ్ నైట్ కూడలి సమీపంలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్‌ఐ జె.రామారావు అవగాహన కల్పించారు. బుధవారం విశాఖపట్నంలో స్కూలు పిల్లలను తీసుకెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టి ప్రమాదం జరగడంతో శ్రీకాకుళం ట్రాఫిక్ పోలీసులు ఆటో సంఘాలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు కిక్కిరిసిన ఆటోల్లో తమ పిల్లలను పంపవద్దని హితవు పలికారు.

బ్యాంకింగ్ సేవలు విస్తృతం



కెనరా బ్యాంక్ బ్రాంచిని ప్రారంభిస్తున్న ఏజీఎం నరసింహారావు

రణస్థలం: ప్రజలు సులభతరంగా ఆర్థిక లావాదేవీలు సాగించేలా బ్యాంకింగ్ సేవలను విస్తతం చేయాలని రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం అన్నారు. రణస్థలంలో కెనరా బ్యాంక్ నూతన బ్రాంచిని ఆ శాఖ ఏజీఎం జి.వి.నరసింహారావు, రీజనల్ మేనేజర్ ఎల్.ఆర్.విజయశ్రీలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని, బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఎం లెంక నాగభూషణరావు, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు డి.బొండపల్లి విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జి.సిగడాం: త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు డి.బొండపల్లి(డి.ఆర్ వలస) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.కీర్తన, పి.హారిక ఎంపికయ్యారని హెచ్‌ఎం ఎం.కూర్మినాయుడు బుధవారం ప్రకటనలో తెలిపారు. వీరిని ఎంఈఓలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, పీడీ బి.రాజ్యలక్ష్మీ కె.బెనర్జీ, ఉపాధ్యాయులు కుమరాపు లక్ష్మణరావు, సర్పంచ్ కుమరాపు శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యులు కుమరాపు రమేష్‌నాయుడు అభినందించారు.

విజయగణపతికి దీపారాధన



ఆకట్టుకున్న దీపారాధన

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి దేవాలయంలో బుధవారం అష్టోత్తర శత దీపారాధన నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అయ్యప్ప తెప్పోత్సవానికి..

సర్వం సిద్ధం



మణిగంగ పుష్కరిణి (ఫైల్)



స్వామి పుష్కరిణిలో తిరిగే తెప్ప



అయ్యప్పస్వామి ఆలయం

- ముస్తాబైన బలగ అయ్యప్పస్వామి ఆలయం
- 24న మణిగంగపుష్కరణిలో ఉత్సవం
- అధిక సంఖ్యలో హాజరుకానున్న స్వాములు

శ్రీకాకుళం కల్చరల్: బలగ అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీక శుద్ధ ద్వాదశి సందర్భంగా శుక్రవారం సాయంత్రం తెప్పోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఆలయ పరిధిలోని మణిగంగ పుష్కరిణిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయ మాఢ వీధులలో తిరువీధి నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తి చేశారు. స్వామివారికి ఏకాదశ ఛత్రాలతో తిరువీధి నిర్వహించనున్నారు. ఈ నెల 24న సాయంత్రం 6గంటలకు ఉత్సవం ప్రారంభం కానుంది.

27 ఏళ్లుగా నిర్వహణ..

స్వామివారి ఆలయ నిర్మాణం 1997లో పూర్తికాగా అదే సంవత్సరం నుంచి తెప్పోత్సవం నిర్వహిస్తున్నారు. అరసవల్లి సూర్యనారానాయణ స్వామి తెప్పోత్సవం జరిగే చిలుకల ద్వాదశి నాడే ఇక్కడ కూడా ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 27 ఏళ్లుగా తెప్పోత్సవానికి అధిక సంఖ్యలో అయ్యప్పస్వాములు హాజరై దీపారాధనలు నిర్వహిస్తున్నారు. అనంతరం బాణసంచా కాల్చడం ఇక్కడి ఆనవాయితీ.

ఏటా ఉత్సవం..



అయ్యప్పస్వాములంతా కలిసి ఏటా ఈ ఉత్సవం నిర్వహిస్తున్నాం. తెప్పోత్సవం నిర్వహణకు భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

– రెడ్డి చిరంజీవులు, ఆలయ అధ్యక్షుడు

కనువిందుగా..



ఏటా తెప్పోత్సవాన్ని కనులపండువగా నిర్వహిస్తున్నాం. అరసవల్లి సూర్యనారాయణమూర్తి తెప్పోత్సవం రోజే ప్రతి ఏడాది ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

– దేవరకొండ శంకరనారాయణ శర్మ, ప్రధాన అర్చకులు

భక్తిశ్రద్ధలతో..



స్వామిని భక్తితో కొలిస్తే అంతా మంచే జరుగుతుంది. తెప్పోత్సవం ఒక పర్వదినం. ప్రతి ఏడాది నిర్వహించడం గొప్పవిషయం. సేవ చేయడం భక్తులకు మంచి అవకాశం.

– దానేటి రాజారావు, గురుస్వామి, ఆలయ కార్యదర్శి

భూ కేటాయింపులపై అభిప్రాయ సేకరణ



ఎస్‌ఎంపురంలో గ్రామసభ నిర్వహిస్తున్న తహశీల్దార్ టి.సత్యనారాయణ

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్‌ఎంపురం గ్రామానికి చెందిన ఎనిమిది మంది సాగుభూమి కోసం ఎస్సైన్‌మెంట్ కమిటీకి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఎస్‌ఎంపురం కొండపై 112 సర్వే నంబర్ సబ్ డివిజన్ 696లో 12 ఎకరాల కేటాయింపులు చేశారు. ఈ కేటాయింపుల్లో పేదలు లేరని స్థానిక సర్పంచ్ కోన సూర్యారావుతో పాటు పలువురు కలెక్టరేట్ స్పందనలో ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ గ్రామసభ నిర్వహించి ప్రజల అభిప్రాయాలు సేకరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా తహశీల్దార్ టి.సత్యనారాయణ, ఆర్‌ఐ మధుప్రియలతో కూడిన రెవెన్యూ అధికారులు బుధవారం గ్రామసభ నిర్వహించారు. మొత్తం 158 మందికి గాను భూ కేటాయింపులకు అనుకూలంగా 49 మంది, ప్రతికూలంగా 109 చేతులెత్తారు. ఈ మేరకు గ్రామసభ తీర్మానం ఉన్నత అధికారులకు అందజేయనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. కాగా, రహస్యంగా భూ కేటాయింపులు చేశారని సర్పంచ్‌కు చెందిన వర్గం ప్లకార్డులతో నిరసన తెలియజేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ కోన సూర్యారావు వర్గం, ఎంపీటీసీలు కింతలి ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ వర్గాల మధ్య స్వల్పవాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు ఇరు వర్గాలను శాంతింపజేశారు.

పేదల కళ్లలో సంక్షేమ కాంతులు



జి.సిగడాం: వాండ్రంగిలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కిరణ్, నాయకులు



రణస్థలం: కొండములగాంలో పథకాల వివరాలను ప్రదర్శిస్తున్న పిన్నింటి సాయికుమార్

జి.సిగడాం: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జి.సిగడాం వాండ్రంగి గ్రామ సచివాలయం వద్ద బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ మక్క వెంకటిసాయి, నాయకులు బలరాం, మోహన్, మహేశ్వరరావు, గోవిందరావు, అక్కలనాయుడు, విష్ణు, సూర్యారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల కళ్లలో సంక్షేమ కాంతులు కనిపిస్తున్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. కొండములగాం గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల జాబితా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, కొండములగాం సర్పంచ్ గొర్లె అప్పలనాయుడు, ఎంపీటీసీ రెడ్డి వాసు, నాయకులు కలిశెట్టి కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: ఇబ్రహింబాద్‌లో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఇబ్రహింబాద్ గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిచారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం పథకాల ఫ్లెక్సీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ కన్వీనర్ మూడి శ్రీరాములు, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, సర్పంచ్ సూర కృష్ణవేణి, ఎంపీటీసీ వెంకన్న పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేదలు దర్జాగా బతికే అవకాశం కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలో గుజరాతిపేట, బాదర్లపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చౌదరి సతీష్, సాధు వైకుంఠరావు, రావాడ జోగినాయుడు, అంధవరపు సంతోష్, టి.కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బాదుర్లపేటలో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

చందక కుటుంబానికి పరామర్శ



రాంప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

శ్రీకాకుళం: జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో అధికారిగా పనిచేసిన చందక వెంకటరాం ప్రసాద్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు బుధవారం పరామర్శించారు. కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రాంప్రసాద్ ఐదు రోజుల క్రితం మరణించారు. రాంప్రసాద్ మామయ్య పాడి లక్ష్మునాయుడు రాజాం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కావటం, మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్‌గా వ్యవహరించటంతోఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు.

డీఆర్‌ఓను కలిసిన బీజేపీ యువమోర్చా నేతలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: రేషన్ బియ్యం పంపిణీ వాహనాలపై ప్రధాని మోదీ చిత్రపటం ఏర్పాటు చేయాలని బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు వెంకట్, ప్రధాన కార్యదర్శి శ్రీను, నాయకులు సాయిబాబు, రమేష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పాలసేకరణ కేంద్రం ప్రారంభం

జి.సిగడాం: మండల కేంద్రం జి.సిగడాంలో గోద్రేజ్ జెర్సీ పాల సేకరణ కేంద్రాన్ని బుధవారం యూనిట్ జిల్లా ఇన్‌చార్జి టి.దివాకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు దాణా కూడా అందిస్తామన్నారు. కార్యక్రమంలో రూట్ అధికారి మీసాల శ్రీనివాసరావు, జ్యోత్స్న పాల్గొన్నారు.

సంక్షేమ రథసారధి సీఎం జగన్



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న మామిడి శ్రీకాంత్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కులం, మతం, పార్టీలు, జెండాలు, ఎజెండాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. అరసవల్లిలో 6వ డివిజన్ సచివాలయం పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు టి.కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేయండి



వై.వి.సుబ్బారెడ్డిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల మండల పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలో ఈ నెల 27న జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో బస్సుయాత్రపై బుధవారం నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రలో అన్ని గ్రామాల నుంచి భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇందుకు ప్రాంతాల వారీగా ఇన్‌చార్జీలను నిమమిస్తున్నట్లు చెప్పారు. ప్రజల్లోకి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేరాలన్నారు. సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యమిస్తున్నారనే విషయం విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలన్నారు. నియోజకవర్గంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జి మూడి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి రాంబాబు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకోట సూర్యారావు, మండల నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, బెండు రామారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాధికార యాత్రకు ఆహ్వానం

రణస్థలం: ఈ నెల 27న ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలో జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్ర సదస్సుకు ఉత్తరాంధ్ర వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆహ్వానించారు. ఈ మేరకు విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు పాల్గొన్నారు.

మనమంతా జగనన్న సైనికులం

జి.సిగడాం: జగనన్న గెలుపుకు మనమంతా సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం నిద్దాం వాండ్రంగి గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశమయ్యారు. సామాజిక యాత్రకు నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు, అభిమానులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏర్నేన ప్రకాశరావు, వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి, నాయకులు మీసాల రాంబాబు, నల్లి తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.



జి.సిగడాం: నిద్దాంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

బాల్య వివాహాలను అరికడదాం



నైరాలో అవగాహన కల్పిస్తున్న సర్పంచ్

శ్రీకాకుళం రూరల్: బాల్య వివాహాలను అరికట్టి, బడిఈడు పిల్లలను పాఠశాలలకు పంపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని నైరా సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్ అన్నారు. నైరా గ్రామ సచివాలయంలో బుధవారం బాల్య వివాహాల నివారణపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండకుండా వివాహాలు చేస్తే పిల్లలు రక్తహీనత బారిన పడతారన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పొన్నాం గ్రామంలో సర్పంచ్ ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఘనంగా సేవాదళ్ దినోత్సవం



చిన్నారులకు సత్యసాయి చిత్రపటాల పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు సత్యసాయి మందిరాలలో బుధవారం సేవాదళ్ దినోత్సవం నిర్వహించారు. హయాతినగరం సత్యసాయి మందిరంలో నామ సంకీర్తన, నగర సంకీర్తన, కుప్పిలి రాజేంద్ర ప్రసాద్ ఆధ్యాత్మిక ప్రసంగం జరిగింది. కార్యక్రమంలో మందిర సభ్యులు కిల్లాన ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు. న్యూకాలనీ చిన్న పుట్టపర్తి మందిరంలో కన్వీనర్ జయరాం గుప్తా ఆధ్వర్యంలో 116మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గణపతి హోమం నిర్వహించారు.



న్యూకాలనీలో దుప్పట్ల వితరణ



గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం